

# నేటి నుంచి డిఎస్‌సి పరీక్షలు

- 55,177 మంది అభ్యర్థులు
- జిల్లాలో 8 హైదరాబాదులో 9 పరీక్ష కేంద్రాలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి డిఇఒ

**ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్**

పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్‌సి పరీక్షకు జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం నుండి ప్రారంభం కానున్న డిఎస్‌సి పరీక్ష ఈనెల 30వరకు జరగనున్నాయి. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్ పాల్ విలేకరుల తో మాట్లాడుతూ డిఎస్‌సి పరీక్ష నిర్వాహనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 08 సెంటర్లను ఎంపిక చేయగా, ఇందులో ఆదోని, ఎమ్మిగనూరులో 1 సెంటర్, మిగిలిన కర్నూలులో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో 9 పరీక్షా కేంద్రాలు కూడా ఉన్నాయన్నారు. ఈ పరీక్షలు మొత్తం 17 కేంద్రాలలో నిర్వహిస్తుండగా 55,177 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతున్నారన్నారు. పరీక్షలు మొదటి సెషన్ ఉదయం 9.30 నుండి 12.00 వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు, మూడవ సెషన్ 4.00 నుండి 5.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. పరీక్షకు హాజరగు విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సెల్లు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 7.30 నుండి సాయంత్రం 5.00 వరకు కాల్ చేసి సమాధానం తెలుసుకోవచ్చునన్నారు. ఫోన్ చేయాల్సిన నెంబర్లు 9032397231, 81218 21266, 9177679042, 9603683182 లు అభ్యర్థులు ఏమైనా సందేహాలకు ఈ నంబర్లకు చేయాలన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి


## - కలెక్టర్ పి.రంజిత్ బాషా - ఘనంగా పర్యావరణ దినోత్సవం



సునయన ఆడిటోరియంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. గురువారం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 'ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' అనే థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా చెట్లను పెంపకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రమాదకరమైన వ్యర్థాలను విడిగా అందజేయాలని కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఇ.శంకర్‌నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలిపారు. కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, ఎస్ఇ పిసిబి శంకర్‌నాయక్ ,పిసిబి ఇఇ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు నారాయణ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఎన్‌సిసి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జెసి డాక్టర్ బి.నవ్య ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని జెసి పిలుపునిచ్చారు. అలాగే కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంబాబు గారు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.


కర్నూలు నగర వనంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**ఒకేషనల్ కళాశాలలో :** కర్నూలులోని బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెట్కూర్ సిఇఒ డాక్టర్ కె.వేణు గోపాల్ పాల్గొన్నారు. లెక్చరర్స్ మల్లికార్జున, సోమేష్, జబీన్ అక్తర్, పార్థసారథి పటేల్, సుజాత, జెస్సింత విద్యార్థులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ భాగస్వామ్యం కావాలి**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి అన్నారు. ఓర్వకల్లు మండలం, పూడిచెర్ల గ్రామంలో మొక్కలు నాటారు. ఓర్వకల్లులోని ఎపిఐఐసి, ఎంఎస్ఎంఇ ఇండస్ట్రియల్ పార్క్ లో పాలితిన్ తయారు చేసే, ప్రైమో పాలీ ప్యాక్ కంపెనీని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓర్వకల్ పారిశ్రామిక వాడలో మరిన్ని పరిశ్రమ లు రాబోతున్నాయన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ విద్యా సాగర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు సుర రాజన, ఇతర నాయకులు పాల్గొన్నారు.


పూడిచెర్ల గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గౌరు


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

# క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

**ప్రజాశక్తి- కోడుమూరు రూరల్**

కోడుమూరు పట్టణంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బెట్టింగ్ పాల్పడుతున్న వారి వద్ద నుంచి రూ.3,40,000 నగదును , ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. సిఐ మనసువద్దీన్ విలేకరులకు తెలిపిన వివరాలు ఈ నెల 3న రాత్రి ఐపిఎల్ మ్యాచ్ బెంగుళూరు రాయల్ చాలెంజర్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ లెవెన్ మ్యాచ్ జరుగుతుండగా లైవ్‌లో టివి ఛానల్, సెల్‌ఫోన్‌లో టెలికాస్ట్ అవుతుండగా రాత్రి 8:30 సమయంలో కోడుమూరులోని శ్రీరామచంద్ర టాకీస్ వెనుక భాగాన గుజరాతి వినోద్ కుమార్, మాది గుండు వేణుగోపాల్, కోసూరు సోమశేఖర్ పలవారి భాస్కర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులందరూ కలిసి మ్యాచ్ చూస్తూ డబ్బులను పందెంగా పెట్టి ఓవర్‌టు ఓవర్, బాల్ టూ బాల్ ఎన్ని పరుగులు వస్తాయి అని ఒకరినొకరు పందెం వేసుకుంటూ కేకలు పెడుతుండగా కోడుమూరు ఎస్ఐ స్వామి, ఎఎస్ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ మద్దేశ్వర్, మహబూబ్ బాషా, మురారి, జగదీష్ విజయ్ కుమార్ భాస్కర్, ఓంకార్ ,హొంగార్డ్ సమక్షంలో నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్నటువంటి సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

### ప్రజాశక్తి సబ్ ఎడిటర్ పద్మకు

# పితృ వియోగం

**ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్**



ప్రజాశక్తి కర్నూలు డెస్క్ సబ్ ఎడిటర్ ఎస్.పద్మకు పితృ వియోగం కలిగింది. ఆమె తండ్రి శేషన్న (70) అనారోగ్యంతో గురువారం కర్నూలు ప్రభుత్వాస్పతిలో మృతి చెందారు. ఆయన స్వగ్రామం కోడుమూరు మండలం ప్యాలకుర్తి కాగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య లక్ష్మమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు సంతానం. ఆయన అంత్యక్రియలు అలంపూర్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. ఆయన మృతి పట్ల ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, డెస్క్ ఇన్‌ఛార్జీ పానుగంటి చంద్రయ్య, ఎడిషన్ కమిటీ సభ్యులు, సిబ్బంది సంతాపం తెలిపారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాన్ని విరమించుకోవాలి

- 10 గంటల పని విధానం వెనక్కు తీసుకోవాలి
- సుందరయ్య సర్కిల్‌లో సిఐటియు నిరసన

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

సిఐటియు కర్నూలు న్యూసిటీ కమిటీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సుందరయ్య సర్కిల్‌లో 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మార్చడం, మహిళలు రాత్రి డ్యూటీలు కూడా చేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నిరసనకు సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులు హరించడం కోసం 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చడాన్ని, మహిళలు రాత్రి వేళల్లో కూడా డ్యూటీలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చాలా దుర్మార్గం అన్నారు. కార్మిక వర్గం 1986 అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని విధానం కోసం ప్రాణ త్యాగాలు చేసి పోరాటం ద్వారా సాధించుకున్నారన్నారు. దేశంలో 1926 సంవత్సరంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున తమ హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులనుహరించి యజమానులకు అనుకూలంగా చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 8 గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందన్నారు. అదే బాటలో టిడిపి కూటమి ప్రభుత్వం బిజెపి నరేంద్ర మోడీకి తలొగ్గి ఆంధ్రప్రదేశ్‌లో కూడా 8 గంటల పని విధానాన్ని మార్చి 10 గంటల పనివిధానాన్ని తీసుకురావాలని, మహిళలు రాత్రి షిఫ్ట్‌ల్లో కూడా డ్యూటీలు చేయాలని రాష్ట్రక్యాబినెట్ సమావేశంలో నిర్ణయంచేయడం సరైంది కాదన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే విధంగా పెద్ద ఎత్తున కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు పక్కనే ఉన్న కేరళ రాష్ట్రంలో కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్లను అమలు చేయబోమని, కార్మికుల పనిగంటలు మార్చబోమని, కార్మికుల హక్కులు కాపాడుతామని కార్మికుల పక్షాన నిలబడతామని మొనగాడిలా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు ఉద్యోగ కార్మికుల హక్కుల జోలికి వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టకపోతే గతంలో జగన్మోహన్ రెడ్డికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. జులై 9న దేశవ్యాపిత సమ్మెకు పెద్ద ఎతుత్తన తరలిరావాలని కోరారు. తక్షణమే ఎపి క్యాబినెట్ చేసిన 10 గంటల పని విధానం, మహిళలు రాత్రి షిఫ్ట్‌లో పనిచేసే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, కె.సుధాకరప్ప, టి.రాముడు, కె.ప్రభాకర్. జి.ఏసు, హుస్సేన్ వలి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు ,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖరు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, హుస్సేన్‌బాష, యు.బతుకన్న , ఆటో యూనియన్, హమాలీ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న సిఐటియు నాయకులు



# రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తో కలిసి కలెక్టర్ డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాక్సిడెంట్ కేసులను నిర్లక్ష్యంగా తీసుకోకుండా యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెళ్లి, రోడ్డు బాగలేక పోవడం వల్ల యాక్సిడెంట్ జరిగి ఉన్నట్లయితే, మరల ప్రమాదం జరగ కుండా వెంటనే మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్‌బి ఎస్‌ఇని ఆదేశించారు. జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పాఠశాలలు రీఓపెన్ అవుతున్నాయని, ప్రతి పాఠశాలకు సంబంధించిన బస్సులు, వ్యాన్ల ఫిట్నెస్‌ను పరీక్షించాలని, వాటిపై నిఘా పెట్టాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. స్టేట్ హైవే, నేషనల్ హైవేలో స్పీడ్ బ్రేకర్ లు అవసరమైన ప్రాంతాల్లో త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్‌అండ్‌బి ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి , కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, పంచాయతీ రాజ్ ఇఇ మద్దన్న , ఆర్‌డిఒ భరత్ చౌహన్, అడిషనల్ డిఎంహెచ్ఒ భాస్కర్, ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ నర్సింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు నగరంలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాష డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఎస్‌సి నర్సింగ్ సెమిస్టర్ ఫీజు రూ.1800 ఉంటే రూ.2500 నుండి రూ.3000 వరకు వసూలు చేస్తున్నారు. క్లినికల్ చార్జెస్ పేరుతో కూడా రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న నర్సింగ్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే డివైఎఫ్ఐగా హయ్యర్ ఎడ్యుకేషన్ బోర్డ్ , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లాలో ప్రయివేట్ నర్సింగ్ కళాశాల అక్రమ ఫీజుల ఆగడాలపై గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పరిశీలించి అక్రమంగా వసూలు చేస్తున్న కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఎన్‌ఎం, జిఎన్‌ఎం, బిఎస్‌సి నర్సింగ్ కళాశాలలో కచ్చితంగా హాస్టల్లో ఉండాలనటం సరైనది అన్నారు. ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనకు దిగవలసి వస్తుందనివారు హెచ్చరించారు.

# కోవిడ్‌పై హెచ్‌ఒడిలతో సమీక్ష

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**


హెచ్‌ఒడిలతో మాట్లాడుతున్న డిప్యూటి సూపరిన్‌టెన్‌డెంట్ శ్రీరాములు

కోవిడ్ వైరస్ ప్రాణాంతకమైనది కాదని ఆందోళన అవసరం లేదని జిజిహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు అన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ వైరస్ పై అన్ని విభాగాల హెచ్‌ఒడిలతో ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రి ఓల్డ్ గైనిక్ విభాగంలో 20 పడకలతో అన్ని సదుపాయాలతో కోవిడ్ వార్డ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఆసుపత్రిలో ఒక్కో డిపార్టుమెంట్ నుంచి ఒక నోడల్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. కోవిడ్ కేసుల దృష్ట్యా ఆస్పత్రిలో వైరస్‌ను ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో కోవిడ్ వైరస్ పైవైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రి ఫ్యాకల్టీతో కూడిన ఎక్ఫర్ట్ కమిటీ టీంను రెడీ చేసి, ఫ్యాకల్టీ వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని కోవిడ్ పరీక్షల కొరకు 99 ఒపి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పత్రికా ముఖంగా ప్రజలకు విన్నపం. ప్రజలు ప్రతి ఒక్కరూ మాస్కులు శానిటైజర్లను ఉపయోగించవలసినగా కోరారు. అనంతరం వీలైనంతవరకు ఈ వైరస్ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఎవరికైనా సిమ్‌టమ్స్ ఉన్నవారు జ్వరం, దగ్గు జలుబు ఉన్నవారు వైద్యులను కలవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్‌ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడిసిన్ హెచ్‌ఒడి డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, పీడియాట్రిషియన్ హెచ్‌ఒడి డాక్టర్ విజయనంద్ బాబు, మైక్రో బయాలజీ అనస్థీషియా హెచ్‌ఒడి, డాక్టర్ విశాల, ప్రొఫెసర్ డా.సుధీర్, పల్మనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ దామమ్ శ్రీనివాసులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డాక్టర్ శివబాల నగంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**ప్రజాశక్తి -కోడుమూరు రూరల్**

2025-26 విద్యా సంవత్సరం ఈనెల 12న ప్రారంభం కానుండడంతో మండలంలోని అన్ని పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను మండల స్టాక్ పాయింట్ అయిన జివిఆర్ జడ్‌పి హైస్కూల్ కోడుమూరు నుండి మండలంలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు డిక్షనరీలు సరఫరా చేస్తున్నారు. మండలంలో దాదాపుగా 8940 మంది విద్యార్థులకు ఈ కిట్లను పాఠశాలలకు అందించనున్నట్లు ఎంఇఒ2 తైమూరు బాష తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి ఈ కిట్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పుస్తకాలను సరఫరా చేస్తుందన్నారు.



# నాగన్న కుటుంబానికి న్యాయం చేయాలి

- రియల్టర్లు కబ్జా చేసిన భూమిని ఇప్పించాలి
- ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

**ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్**

నాగన్న భూముల కబ్జాపై సమగ్రమైన విచారణ చేయాలని, నాగన్న కుటుంబానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ డిమాండ్ చేశారు. కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా వెట్టి వారి కుటుంబం మొత్తం సాగు చేసుకుంటున్న భూమికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. గురువారం కార్మిక కర్షక భవన్లోని రైతు సంఘం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జి .రామకృష్ణతో పాటు ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి కె.మధు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి సామాజిక తరగతికి చెందిన నాగన్న కొన్ని ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్నాడని ప్రభుత్వం మాత్రం ఆయనకు హక్కు కల్పించడం నిరాకరిస్తున్నదన్నారు. 2022లో స్థానిక తహశీల్దార్ పట్టాలు ప్రదానం చేయాలని కోరామని తెలిపారు. 2023లో భూ పంపిణీ సందర్భంగా సర్వే చేసినప్పటికీ నాగన్న కుటుంబానికి పట్టాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి విలువ రావడంతో రియల్ ఎస్టేట్ వారి యొక్క కన్నుబడి వాటిని ఖాళీ చేయాలనే ప్రయత్నం నిరంతరం సాగిన దాంట్లో భాగంగానే రియల్టర్లు నాగన్న భూమిని, వారి కుటుంబానికి దక్కకుండా చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఈ సమస్యపై తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రియల్టర్లు ఆక్రమించుకుని, కబ్జా చేసిన భూమిని నాగన్నకు వారి కుటుంబానికి ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భూముల సమస్యపై స్థానిక పోలీసులు జోక్యం చేసుకోవడం వారిపై చేయి చేసుకున్నట్లు పత్రికల్లో వార్తలు రావడం బాధాకరమైన విషయమన్నారు. సామాన్యుల పక్షాన పోలీసులు ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. నాగన్నకు చెందిన భూమిపై అంటే సాగు చేస్తున్న భూమిపై రియల్టర్లు ఆక్రమించుకున్న వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. నాగన్నకు న్యాయం చేయకపోతే ప్రజా సంఘాలను, ప్రజలను కూడగట్టి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరిక చేశారు.



-విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జి.రామకృష్ణ

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### - జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**


మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎస్‌పి

జూన్ 5 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గహం ముందు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మొక్కను నాటారు. వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు పి.నిర్మల, తదితరులు

# సుందరయ్య సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుందరయ్య సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టాలని నగర కమిషనర్ ఎస్.రవీంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.రాముడు, పిఎస్. రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఎస్.రోశయ్యలతో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నగర కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానం కొత్త బస్టాండ్ రోడ్డు నుండి మార్కెట్ యార్డ్ ఇందిరాగాంధి నగర్, పంప్‌హౌస్ అశోక్ నగర్, నేతాజీ రోడ్డు వరకు ఉన్న రోడ్డును సుందరయ్య మార్గ్‌గా కొత్త బస్టాండ్ నుండి ఇందిరాగాంధి నగర్‌రోడ్డు ప్రారంభమయ్యే సర్కిల్‌కు సుందరయ్య సర్కిల్‌గా నిర్మాణం చేపట్టే కౌన్సిల్ సమావేశం చేసిన తీర్మానం ప్రకారం అప్పటి మేయర్ బంగి అనంతయ్య సుందరయ్య సర్కిల్ బోర్డును కూడా ప్రారంభించారు. 2010లో 40వ వార్డు కార్పొరేటర్ టి.రాముడు సుందరయ్య సర్కిల్‌లో సుందరయ్య విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ఇచ్చిన లేఖను నగర కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలుపుతూ మేయర్ ఎస్.రఘురాంరెడ్డి చేసిన తీర్మానం కాపీలను ఇస్తూ నగరం కమిషనర్‌కు వివరించారు. అక్కడ సర్కిల్ ఏర్పాటు చేయకపోవడం వలన రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారుడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. సిపిఎం విజ్ఞప్తికి స్పందించిన నగర కమిషనర్ సర్కిల్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

## యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



మెడికల్ సర్జికల్ ఏజెన్సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

యువత వ్యాపార వేత్తగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్‌లో మాతాశ్రీ మెడికల్ సర్జికల్ ఏజెన్సీని ప్రారంభించారు. మాతా శ్రీమెడికల్ ఏజెన్సీ సభ్యులు గీతాంజలి, మల్లెల జీవన్, సుశీల్, యుకె.గంగాధర్‌లు ఎమ్మెల్యే బీవీని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బీవీ మాట్లాడుతూ... యువత అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లే విధంగా తమ ప్రభుత్వం, తన తరఫున తమ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, టిడిపి నాయకులు డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. డాక్టర్ బాలాజీ, డాక్టర్ బాలయ్య, డాక్టర్ ఆనందరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**టిడిపిలోకి పెద్ద మరివీడు వైసిపి నాయకులు :** గోనెగండ్ల మండలం పెద్ద మరివీడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే బీవీ నివాసంలో బిటి.లక్ష్మన్న, జెసిబి రాజుతో పాటు 200 మందికి ఎమ్మెల్యే బీవీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ముగిసిన వేలం

ప్రజాశక్తి - ఆదోని




వేలం నిర్వహిస్తున్న కమిషనర్ కృష్ణ

మున్సిపాలిటీ పరిధిలోని ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్ వేలం ముగిసింది. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో కమిషనర్ కృష్ణ, రెవెన్యూ ఆఫీసర్ నాసిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో వేలం పాట పోటాపోటీగా సాగింది. 2026 మార్చి 31 వరకు రోడ్డు వారీగా సుంకం వసూలుకు రూ.53 లక్షలు సర్కారువారి పాట నిర్ణయించారు. పోటాపోటీగా సాగిన వేలంపాటలో రూ.61.80 లక్షలకు మహేష్ బాబు దక్కించుకున్నారు. వేలంపాటలో ముజీబ్ అహ్మద్, తిమ్మప్ప, వెంకటేష్, కాశీ, రాజశేఖర్, ముని ఉన్నారు.

## వైభవంగా కామేశ్వరి, శనగల బసవన్న విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - ఆస్పరి



శనగల బసవన్నకు పూజ చేస్తున్న భక్తులు

మండలంలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచ లింగేశ్వర స్వామి ఆలయంలో రత్నగర్భ గణపతి, శ్రీకామేశ్వరి దేవి, పులి వాహనం, నందీశ్వరుడు, శనగల బసవన్న దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపనను శ్రీనివాస నాయన ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గురువారం వేదపండితులు దత్తాత్రేయ శాస్త్రి, రాజ స్వామి, అనిల్ స్వామి, సంతోష్ స్వామి, బాలాజీ స్వామి, అనంత శర్మ, సిద్ధరామయ్య స్వాములు యంత్ర విగ్రహ ప్రతిష్టాపనలు నిర్వహించారు. ప్రాణప్రతిష్ట హోమాలు, పూర్ణాహుతి, నేత్రోన్మీలనం, బలిహరణం, కలశ ఉద్వాసన దర్శనం, తీర్థ ప్రసాద వినియోగం, మహదాశీర్వచనం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పండగ వాతావరణం నెలకొంది. రవి, ప్రతాప్ స్వామి, ధనంజయ గౌడ్, వెంకటేష్, భీమన్న, చిన్న రెడ్డి, వీరేష్, సుధా, రవీంద్ర, నాగరాజు, శ్రీనివాసులు, సూరి, తిక్కయ్య, ముక్కన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -దేవనకొండ



అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. మృతుని భార్య బోయ లక్ష్మి ఫిర్యాదు మేరకు, పోలీసుల వివరాల మేరకు... పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన బోయ హరిబాబు (36) దేవనకొండ మండలం వెలమకూరు గ్రామంలో పదేళ్ల నుంచి ప్రయివేట్ క్లినిక్ పెట్టుకుని వైద్యం చేస్తూ, ఆరెకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు రాక రూ.10 లక్షల అప్పులు మిగిలాయి. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయి గ్రామ శివారులోని జమ్మి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల్లో విషాధఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాని 'పల్లె పండగ'

- బిల్లులు పెండింగ్.. చెల్లింపులో తీవ్ర జాప్యం...
- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు
- కొన్నిచోట్ల ఆగిన పనులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

**వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని గగ్గోలు పెట్టి, తీవ్ర విమర్శలు గుప్పించిన టిడిపి కూటమి నేతలు 'పల్లెపండగ' పనులను సకాలంలో పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో మెటీరియల్ కాంపొనెంట్ పనులు చేసేందుకు గతేడాది నవంబరులో ఆర్భాటంగా శంకుస్థాపన చేసేశారు. చివరికి బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పనులు చేపట్టేందుకు టిడిపి, జనసేన, బిజెపి నేతలు ముందుకు రావడం లేదు.**

ఉపాధి హామీ చట్టం కింద గ్రామాల్లో 'పల్లె పండగ' పేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, రైతులకు గోకులం షెడ్లు నిర్మించింది. పనులు చేసిన వెంటనే వారం వారం బిల్లులు చెల్లిస్తామని అధికారులు చెప్పడంతో గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కాంట్రాక్టర్లు రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి పనులను శరవేగంగా చేపట్టారు. పనులు చేసి నెలలవుతున్నా నేటికీ బిల్లులు చెల్లించలేదు. వారంతా లబోదిబోమంటున్నారు. బిల్లులు రాక కొన్ని పనులు ముందుకు సాగడం లేదు. ప్రతి శుక్రవారమే బిల్లులు అవుతాయని చెప్పినా.. వారాలు మారుతున్నాయే తప్ప బిల్లులు మాత్రం రావడం లేదు.

మండలంలో గతేడాది అక్టోబరులో 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలు చేపట్టేందుకు మొదటి విడతగా 23 గ్రామాలకు 30 పనులు గుర్తించి రూ.2 కోట్లు ఉపాధి చట్టం కింద మంజూరు చేసింది. నవంబరులో వేసిన రోడ్లకు ఇంత వరకు బిల్లులు చెల్లించలేదు. పల్లె పండగ రెండో విడతలో భాగంగా 21 గ్రామాలకు 40 పనులను గుర్తించి రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే గ్రామంలో వందశాతం పనులు పూర్తయ్యాయి. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కాంట్రాక్టర్లు పోటీపడి మరీ పనులు చేపట్టినప్పటికీ ఇంతవరకు బిల్లులు అందలేదు. మూడో విడతలో 24 గ్రామాలకు 24 పనులు రూ.2 కోట్లు ఉపాధి చట్టం కింద మంజూరు చేసినప్పటికీ నాయకులు ముందుకు రావడం లేదు. పనులు చేసిన వారు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. తాము పనులు చేసిన వెంటనే క్వాలిటీ అధికారులు వచ్చి తనిఖీలు చేశారని, బిల్లులు రావడం లేదని వాపోతున్నారు. నాయకులకు, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించాల్సి ఉండడంతో పనులు ముందుకు సాగడం లేదు. బకాయిలు చెల్లిస్తే పనులు చేస్తామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు.

**'కూటమి' నాయకులు అప్పులపాలు**

'పల్లె పండగ' అభివృద్ధి పనులు చేసిన కూటమి నాయకులు అప్పుల పాలవుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి రోడ్లు, కాలువల నిర్మాణం చేపడితే బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నామని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను ఆర్భాటంగా ప్రారంభించిన ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తోంది. కాంట్రాక్టర్ల అవతారమెత్తిన కూటమి నాయకులు కారాలు, మిరియాలు నూరుతున్నారు. ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పల్లె పండగలో భాగంగా వేసిన సిసి రోడ్డు

**జిఎస్‌టి భారం**

పల్లెపండగ పేరుతో చేస్తున్న పనులకు చెల్లించే బిల్లులకు 18 శాతం జిఎస్‌టిని ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోంది. రూ.లక్ష బిల్లుకు రూ.18 వేలు కోత విధిస్తున్నారు. జిఎస్‌టి బిల్లు ఉంటే మినహాయిస్తామని అధికారులు చెబుతున్నారు. పల్లె పండగ పనులు చేస్తున్న వారంతా కూటమి నాయకులు, కార్యకర్తలు కావడంతో జిఎస్‌టి వసూలు భారం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్డుకు సిమెంట్‌కు మినహాయించి మిగతా మెటీరియల్‌కు బిల్లులు ఇచ్చే సంస్థలు ఎక్కడా లేదు. సిసి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్లుగా పార్టీల కార్యకర్తలు, నాయకులు వ్యవహరిస్తున్నారు. బిటి రోడ్ల నిర్మాణానికి రూ.కోట్లలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఐటి రిటర్న్స్ దాఖలు చేసే లైసెన్స్ కాంట్రాక్టర్లు రంగంలో ఉన్నారు. వీరు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్లు కావడం వల్ల వీరి నుంచి ప్రభుత్వం రూ.5 శాతం జిఎస్‌టి వసూలు చేస్తోంది. పల్లె పండగ పనులను జిఎస్‌టి నుంచి మినహాయించాలని కూటమి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

**బిల్లులు ఉన్నతాధికాలకు పంపించాం**

- పంచాయతీరాజ్ డిఇ ఆర్.రాణి

పల్లె పండగలో భాగంగా మొదటి, రెండో విడతలు చేసిన పనులకు బిల్లులు ఉన్నతాధికారులకు పంపించాం.



స్వాధీనం చేసుకున్న విత్తనాలు

అనుమతి లేకుండా నిల్వ ఉన్న

## పత్తి విత్తనాలు స్వాధీనం

- విజిలెన్స్ ఎఒ విశ్వనాథ్

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాలపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన పత్తి విత్తనాలను వ్యవసాయ విజిలెన్స్ ఎఒ విశ్వనాథ్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు మాలపల్లి గ్రామం చేరుకున్న ఆయన నాగమల్లేష్ ఇంట్లో నిల్వ ఉన్న రూ.1.50 లక్షల విలువ గల సుమారు 165 కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి లైసెన్సు లేకుండా, ఎలాంటి అనుమతులూ లేకుండా విత్తనాల విక్రయం చేస్తున్నారు. ఈ విషయంపై వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. అనంతరం ఎఒ జీరా గణేష్‌తో కలిసి విత్తనాలను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. పత్తి విత్తనాలను ల్యాబ్‌కు పంపించిన తర్వాత నివేదిక ఆధారంగా నిర్ణయం ఉంటుందని తెలిపారు. రూ.కోటి విలువ గల విత్తనాలు దొరికాయని ప్రచారం కాగా కేవలం రూ.1.50 లక్షల విలువ అని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య ఇంటి వెనుక ఉన్న పత్తి విత్తనాలు అతనివి కాకుండా తన అన్న కుమారుడు నాగమల్లేష్‌కు చెందినవని చెప్పడం కూడా అధికారులపై ఒత్తిడి వల్ల పంచనామా మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. విఎఎ మదార్, ఇన్‌ఛార్జీ విఆర్‌ఒ ప్రభాకర్, విఆర్‌ఎ ఈరన్న పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తున్న అధికారులు

- పొలంలోకి దిగితే కేసులు నమోదు చేస్తామని బెదిరింపులు

ప్రజాశక్తి - మంత్రాలయం



మాట్లాడుతున్న ముత్తమ్మ

మండలంలోని సౌల హళ్లి గ్రామంలో సర్వే నెంబరు 19బి1ఎలో 2.89 భూమిని గత 30 ఏళ్లుగా సాగు చేస్తున్నామని, గ్రామంలో కొంత మంది ఆ భూమిలో పట్టాలిచ్చారని, భూమి తమదేనని వాదిస్తున్నారని బాధితురాలు హరిజన ముత్తమ్మ వాపోయారు. గురువారం ఆమె మాట్లాడారు. ఈ విషయమై హైకోర్టులో కేసు వేయగా 26609/2023 రెవెన్యూ, పోలీసులు అధికారులు భూమి సాగు చేసుకోవడానికి అడ్డు చెప్పరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ అధికారులను కలిసి ఆ భూమిని సాగు చేయకుండా అడ్డుపడుతున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులు తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించి భూమి సాగు చేయకూడదని బెదిరించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలున్నా అధికారులు ఇలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. గతంలో ఇదే విషయంలో జోక్యం చేసుకున్నందుకు మంత్రాలయంలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన చంద్రశేఖర్‌పై కోర్టు ధిక్కరణ కేసు హైకోర్టులో విచారణ జరుగుతోందని చెప్పారు. టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డిని ఆశ్రయించగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం.. స్థల సేకరణకు గ్రామసభ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని కుప్పగల్ గ్రామ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి గురువారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గ్రామ సభ నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు, సమస్యలు విన్న సబ్ కలెక్టర్ న్యాయమైన పరిహారంతో పాటు ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఈ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కౌతాళం తహశీల్దార్ ఇన్‌ఛార్జ్ రజినీకాంత్ రెడ్డి, డిటి గుండాల నాయక్, సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - నందవరం

గ్రంథాలయాల్లో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా నందవరం గ్రంథాలయ అధికారి వై.శివరామప్రసాద్ మాట్లాడారు. గతనెల 28 నుంచి ఈనెల 5 వరకు దాదాపు 40 రోజులు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆశా వర్కర్ బి.క్లాపన, రామ్ లక్ష్మి పాల్గొన్నారు. వారు విద్యార్థులకు పుస్తక పఠనం గురించి వివరించారు. అనంతరం విజయలక్ష్మి, ఖైజర్ ముజాహిద్, బి.మైజ్నాల్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, పెన్సిల్ బాక్స్, రంగు పెన్‌లను అందజేశారు.

## వేతనం కోసం పోరు బాట

ప్రజాశక్తి - ఆదోని

కనీస వేతనం అమలు చేయాలని మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన బాట పట్టారు. గురువారం ఆదోనిలోని భీమాస్ కూడలిలో రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పీరా సాహెబ్, జనరల్ సెక్రటరీ సోమన్న, ట్రెజరర్ అహ్మద్ మాట్లాడారు. దశాబ్ద కాలంగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించకపోవడం తగదని తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోకపోవడంతోనే విధులు బహిష్కరించి ఆందోళనబాట పట్టామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. టెక్నికల్ రూ.29 వేలు, నాన్ టెక్నికల్ రూ.24,500 వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. విధుల్లో చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు పూర్తిస్థాయిలో విధులకు హాజరు కాబోమని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, యుటిఎఫ్ నాయకులు సునీల్ రాజ్ కుమార్, కౌన్సిలర్లు ఫయాజ్ అహ్మద్, బాలాజీ, నాయకులు భాస్కర్, కిషోర్, చిన్నఈరన్న శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులు శివకుమార్, కృష్ణమూర్తి, శరత్, రామాంజి, కర్రెప్ప, వీరేష్, భరత్ పాల్గొన్నారు.

**మున్సిపల్ ఛైర్మన్ సంఘీభావం**

మున్సిపల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ సిహెచ్.లోకేశ్వరి హామీ ఇచ్చారు. శిబిరాన్ని సందర్శించి కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.



సంఘీభావం తెలుపుతున్న మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి

# పుకార్లు నమ్మొద్దు

- సోదరభావంతో మెలగాలి - ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి - ఆదోని

పుకార్లు నమ్మవద్దని, అందరూ సోదర భావంతో మెలిగి కలిసి మెలిసి పండగలను జరుపుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో డీఎస్పీ హేమలత అధ్యక్షతన శాంతి సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ శివరాముడు, సిఐలు శ్రీరామ్, రామలింగప్ప, రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదన్నారు. ఈ నెల 7న బక్రీద్ పండగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తిశ్రద్ధలతో పండగలను జరుపుకోవాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, చట్టాలకు లోబడి ఉండాలని తెలిపారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే 100కి కానీ, స్థానిక పోలీసులకు కానీ తెలియజేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తామని తెలిపారు. కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ... సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. శానిటేషన్‌కు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... వదంతులను నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టిగా ఉంటూ బక్రీద్ పండగను, త్వరలో వచ్చే వినాయక చవితి పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలని కోరారు. హిందూ, ముస్లిం మతపెద్దలు విట్టా రమేష్, ప్రతాప్, దేవిశెట్టి ప్రకాష్, కునిగిరి నీలకంఠ, సౌదీ రావుఫ్, ఉమ్మి సలీమ్, ఖాజీ అల్తాఫ్ హుస్సేన్, జుబేర్ అహ్మద్, ఫయాజ్, ఉస్మాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# మొక్కలు నాటి పరిరక్షించాలి : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 30వ వార్డులోని ఎల్లమ్మ బీడులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తు తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని అందించాలనే సంకల్పంతో మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ కురువ మల్లయ్య, టిడిపి నాయకులు మహేంద్ర, మహేష్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మెప్మా జయవర్ధన్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమాన్ని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.పద్మావతి ప్రారంభించారు. ప్రతి విద్యార్థినితో తల్లి పేరుతో మొక్కను నాటించారు. అనంతరం 'ఏక్ పెడ్ మాకే నామ్ 2.0'ను వీక్షించారు. వైస్ ప్రిన్సిపల్ కె.చంద్రన్, పద్మజ నాన్సీ, కె.వెంకటేశ్వర్లు, కె.శిరీష, మీనా చంద్రన్, హరీష్ కుమార్, ఎం.వెంకటేష్, అంజలి పాల్గొన్నారు. **ఆదోని**లోని టెలికాం నగర్‌లో స్థానికులు కట్టా స్వామి దాస్, సామ్యూల్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుతో కలిసి మున్సిపల్ కమిషనర్ కృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖాళీ ప్రదేశాలు, ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కమిషనర్ పర్యటించారు. ఆరుబయట చెత్తాచెదారం వేసిన వారిపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం రోడ్లు, కాలువల్లో వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు. మురుగునీరు పారకుండా కాలువల్లో నిలిచి దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, డస్ట్ బిన్నులు ఉపయోగించాలని సూచించారు. అలాగే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్ఐజి కాలనీలో మొక్కలు నాటారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు శశిధర్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ అంటే చదువు పోరాటం మాత్రమే కాదని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతుందని తెలిపారు. పిల్లలకు ఆస్తులు, అంతస్తులు ఇవ్వకున్నా బతుకుతారు కానీ ఆక్సిజన్ లేకుండా బతకలేరని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్, ఉత్తేజ్, మహేష్, రాజు, కార్తీక్, జగన్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీలో కౌన్సిలర్ ఫయాజ్ ఆధ్వర్యంలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. సచివాలయ శానిటేషన్ సెక్రటరీ వెంకప్ప, కాలనీవాసులు ఉన్నారు. **మంత్రాలయం** మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్‌రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ... పచ్చదనంతో వాతావరణం సమతుల్యం అవుతుందనే విషయం తెలియక అడవులను కొట్టేస్తున్నారని తెలిపారు. చెట్లు నరకడం వర్షాలు సకాలంలో కురవక, పంటలు పండక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తల్లి పేరిట కానీ, ఇష్టమైన వారి పేరుతో ఒక మొక్క నాటాలని కోరారు. అశోక్ రెడ్డి, పవన్, నరసింహ, రఘు, శివ, డేవిడ్, ఎంపిడిఒ నూర్జహాన్, పిఆర్ ఎఇ మల్లయ్య, ఏపీవో భక్తవత్సలం, కార్యదర్శి ఇస్రత్ బాష, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శివ ప్రసాద్, కవిత పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం నేమకల్లు, బంటనహాల్ గ్రామాల్లో సర్పంచి సుశీలమ్మ, టిడిపి నాయకులు సురేష్, నేమకల్లు ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి ఆధ్వర్యంలో ఏపీవో జుబేర్ అహ్మద్ మొక్కలు నాటారు. టెక్నికల్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే పోలీసు స్టేషన్ ఆవరణలో చిప్పగిరి ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు మొక్కలు నాటారు. **హాలహర్వి**లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సర్పంచి మల్లికార్జున అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఎంపిడిఒ వరలక్ష్మి, ఇన్‌ఛార్జీ తహశీల్దార్ లక్ష్మి, ఎపిఎం శివయ్య, ఏపీవో చక్రవర్తి, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జీ పాల్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. **దేవనకొండ** వెలుగు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. వెలుగు ఎపిఎం నరసన్న పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల, కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేర్వేరుగా మొక్కలు నాటారు. ఎంపిడిఒ రమణారావు, ఏపీడీ లక్ష్మన్న, ఏపీవో రాజునాయక్, టిడిపి మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, టిఎలు వెంకప్ప, గంగన్న పాల్గొన్నారు. **నందవరం** మండలం హాలహర్వి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్, టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, టెక్నికల్ అసిస్టెంట్ రాజు మొక్కలు నాటారు. పాఠశాల ఉపాధ్యాయులు గోపీనాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ హరి, టిడిపి నాయకులు గోవిందు, మణి కుమార్, చిన్న దావీదు, జగన్నాథ్ రెడ్డి, సురేష్, ఏసేపు, బుడ్డ రంగన్న, కార్పెంటర్ ఖాజా, ఇమ్మానుయేలు, చింతకాయల వెంకటేష్, భీమయ్య, మాల గోరంట్ల, బిడిసి రంగన్న పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బీవీ




ఆదోనిలో మొక్కలు నాటుతున్న కమిషనర్ కృష్ణ



చిప్పగిరిలో మొక్కలు నాటుతున్న అధికారులు



కప్పట్రాళ్ల (దేవనకొండ)లో మొక్కలు నాటుతున్న మల్లికార్జున



నందవరం



మంత్రాలయం



మాట్లాడుతున్న వైకుంఠం శివప్రసాద్

## వెన్నుపోటు పొడిచినందుకే ఇంటికే పరిమితం : టిడిపి

ప్రజాశక్తి - ఆలూరు

ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి నందుకే జగన్‌ను, వైసిపిని ఇంటికి పరిమితం చేశారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ తెలిపారు. గురువారం వైకుంఠం శివప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్లలో నియంత పాలనతో నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ లేదని తెలిపారు. మద్యం నియంత్రణ పేరుతో జగన్ బ్రాండ్‌తో మద్యం అమ్మకాలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఆపేయడం, రిటెండరింగ్‌తో ప్రాజెక్టులను నాశనం చేశారని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై దాడులు, దళితులను హత్యలు చేయడం, యువతను గంజాయి మత్తులో దింపి వారి జీవితాలను నాశనం చేసినట్లు తెలిపారు. తల్లిని, చెల్లిని, బాబాయిని వెన్ను పోటుతోనే కాకుండా గొడ్డలి వేటుతో చంపిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వంపై 'వెన్నుపోటు దినం' అంటూ నాయకులకు చెప్పి బెంగళూరు ప్యాలెస్‌లో పడుకోవడం వెన్నుపోటు దారుడు జగన్‌కే చెల్లుతుందన్నారు. మాజీ ఎంపిపిలు రామచంద్ర నాయుడు, ఉచ్చీరప్ప, బిల్లేకల్ వెంకటేష్, కృష్ణ యాదవ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కురువ జయరాం, సీనియర్ నాయకులు శేషగిరి, చిప్పగిరి మండల కన్వీనర్ షేక్షావలీ, జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ పాల్గొన్నారు.

## సభ్యత్వంతో జీవిత బీమా : జనసేన



కిట్లను అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వంతో జీవిత బీమా పొందాలని జనసేన మండల నాయకులు రామాంజనేయులు కోరారు. గురువారం జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు సూచనల మేరకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కౌతాళం మండలం చూడి గ్రామంలో రూ.500తో క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న వాలంటీర్లకు, కార్యకర్తలకు కిట్లను అందజేసినట్లు తెలిపారు. జనసేన నాయకులు రాంబాబు, సాయిబన్న, ఆకాష్, భీమేష్, కోటేశ్వర, శరణప్ప గౌడ్, బసవరాజు, తిమ్మప్ప, మంగలి వీరప్ప, గంగాధర్ పాల్గొన్నారు.

## బుట్టా ప్రతుల్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన బుట్టా ప్రతుల్‌ను వైసిపి నాయకులు సన్మానించారు. గురువారం వైసిపి పట్టణ నాయకులు మహబూబ్ బేగ్, షేక్ చాంద్, 15వ వార్డు ఇన్‌ఛార్జీ సయ్యద్ ఫయాజ్, నాసిర్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎన్ఎమ్‌డి.షరీఫ్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో శ్రమించి, నాయకత్వ లక్షణాలతో ముందడుగు వేస్తున్న ప్రతుల్‌కు రాష్ట్రస్థాయి బాధ్యతలు రావడం సంతృప్తిగా ఉందని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఆయన సేవలు ఉపయోగకరంగా నిలుస్తాయని చెప్పారు.

**నందవరం :** వైసిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా బుట్టా ప్రతుల్‌ను నియమించడంతో యువతలో మరింత ఉత్సాహం పెరిగిందని వైసిపి నాయకులు తెలిపారు. గురువారం వైసిపి కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ జె.శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, వైసిపి నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్ర యువజన విభాగానికి బుట్టా ప్రతుల్ వంటి యువ నాయకుడి నాయకత్వం దక్కడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు.



బుట్టా ప్రతుల్‌ను సన్మానిస్తున్న 15వ వార్డు సభ్యులు



నందవరం

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



మొక్కలు నాటుతున్న డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మండల ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ టి.అజయ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో పార్కులో ఆయన మొక్కలు నాటారు. ఖాళీ ప్రదేశాలు, ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, వ్యర్థాలను డస్ట్ బిన్‌లో వేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపిడిఒ జనార్ధన, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మధు, పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదెప్ప, పంచాయతీ సిబ్బంది ఎంకప్ప పాల్గొన్నారు.

## శ్రీమఠంలో చిక్‌బల్లాపుర ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని కర్ణాటక రాష్ట్రం చిక్‌బల్లాపుర ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం సహాయక పిఆర్‌ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...


## కెడిసిసిబి ఛైర్మన్‌గా విష్ణువర్థన్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ ప్రత్యేక అనుబంధం


శుక్రవారం 06 జూన్ 2025 పేజీలు 08




# ప్రజా నాయకుడికి పట్టాభిషేకం

- 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన నేపథ్యం
- రాజకీయ చాణక్యుడుగా చెరగని ముద్ర
- కార్యకర్తలను కాసే ఇనుప కంచె
- ఉప్పెనను సైతం ఎదురించే ఉక్కు గుండె
- నేడు కెడిసిసి ఛైర్మన్‌గా డి.విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

పట్టు పట్టరాదు పట్టి విడువ రాదు. పట్టి విడుచుట కన్నాపరగ చచ్చుట మేలు...అన్నాడు అలనాడు యోగి వేమన... తాను ఏదైనా పట్టుపడితే ప్రజల కోసం తన కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్లి సాధించే పట్టువదలని విక్రమార్కుడు. తనని ఎవరైనా సవాలు చేస్తే యుద్ధ రంగంలో పరాక్రమం చూపే విక్రమసింహుడతడు. అవసరమై చేయి చాచితే హక్కున చేర్చుకొని ఆదరించే ఆపన్న హస్తం, కాదని ఎదురు తిరిగితే శత్రువు పాలిట అది భస్మాసుర హస్తం. నమ్మినవారికి బోలా శంకరుడు, ఎదిరించిన వారికి కాలరుద్రుడు. ఆయన కళ్ళలో క్రౌర్యం ప్రసరించినా, మనసులో మాత్రం తన అనుకున్న వారిపై ప్రేమ, కరుణ పుష్పాలై వికసిస్తాయి. రాజకీయ సుదీర్ఘ అనుభవ చరిత్ర కలిగిన అపర చాణిక్యత ఆయన సొంతం. అందుకే ఆయన నడిచే ప్రతి అడుగు ఓ చరిత్ర. 70 పదుల వయసులోనూ నవ యువకుడిగా నిత్యం ప్రజాసేవలో అంకితమై అవిశ్రాంతంగా కృషి చేస్తున్న అలుపెరుగని నవ యువకుని జోష్ ఆయన సొంతం. ఆయన యువతకు స్ఫూర్తి. కష్టాలు నష్టాలు ఎన్ని ఎదురైనా దొనకని వెనకని ఉక్కు గుండు, తనను నమ్మిన వారికి



ఎలాంటి ఆపద రాకుండా పరిరక్షించే ఉక్కు కవచం, కాపు కాసే ఇనుప కంచె, రాజకీయపరంగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును కలిగిన పట్టువదలని విక్రమార్కుడు మరెవరో కాదు ఆయనే ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి అలియాస్ డి.విష్ణువర్ధన్ రెడ్డి. నేడు ఆయన కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన ఛైర్మెన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేకం.....

# కెడిసిసి బ్యాంకు చరిత్ర ఇదే...

**ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్**

కర్నూలు జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ 1919 ఫిబ్రవరి 2న స్థాపించబడింది. అప్పటి నుంచే దాని కార్యకలాపాలను ప్రారంభించింది. ఇది 894 గ్రామాలు, 99 ప్రాథమిక వ్యవసాయ సహకార క్రెడిట్ సొసైటీలలోని 54 మండలాలు, 1 ఆర్ఎఫ్‌సిఎస్, 1 జెఎఫ్‌సిఎస్, 1 ఎఫ్ఎస్‌సిఎస్, 23 శాఖల నెట్‌వర్క్‌తో అధికార పరిధిని కలిగి ఉంది. ఇది వ్యవసాయ పంట రుణాలు, పాడి, గొర్రెలు, చిన్న నీటిపారుదల, ట్రాక్టర్లు, పౌల్ట్రీ, ఉద్యానవన మొదలైన పెట్టుబడి క్రెడిట్‌లకు రైతులకు సహకార సంఘాల ద్వారా మరియు నేరుగా శాఖల నుండి రుణాలను అందిస్తోంది. దీనికి అదనంగా, బ్యాంక్ రైతు సభ్యులకు సహకార సంఘాల ద్వారా మరియు ఇతరుల కింద ఉన్న బ్యాంకు శాఖల నుండి నేరుగా రైతు నేస్తం, కర్షక జ్యోతి మొదలైన వివిధ రుణాలను అందిస్తోంది.




## ఎంపీ, ఎమ్మెల్యే గెలుపులో విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర

- కోడుమూరులో ఎగిరిన టిడిపి జెండా
- తొలి సారి ఎమ్మెల్యేగా బొగ్గుల దస్తగిరి

కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గెలుపులో కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. కోడుమూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేశారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ సతీష్‌పై టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,583 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.


వార్త 4వ పేజీలో

## యువతకు స్ఫూర్తి విష్ణువర్ధన్ రెడ్డి



నిత్యం ప్రజలకు ఏదో రకంగా సేవ చేయాలన్న తపన కలిగిన వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డి అన్న ఆయన యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలుస్తారు. ఆయనంటే నాకు ప్రాణం. ఆయన కోసం యువత నిత్యం వెన్నంటే ఉంటుంది. ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన సమస్యకు అడ్డుకట్ట వేసి నిలబడే నిజమైన నాయకుడు. ఆయన ప్రజా నాయకుడు. ప్రభుత్వం ఆయనకు కెడిసిసిబి చైర్మన్‌గా అవకాశం కల్పించింది. భవిష్యత్తులో ఆయనకు గొప్ప ప్రజాప్రతినిధిగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు.

**- జి.సూర్య ప్రకాష్ నాయుడు, కర్నూలు మండల యూత్ ప్రెసిడెంట్.**

## నమ్మిన వారి కోసం
## ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం



ఒక వ్యక్తిని తన మనిషి అని నమ్మితే చాలు వారికోసం ఎంత దూరమైనా ఎంత కష్టమైనా అండగా నిలబడి ఆదుకునే వ్యక్తిత్వం విష్ణువర్ధన్ రెడ్డి అన్నది. ప్రజల కోసం అహర్నిశలు పాటుపడే అపర కృషీ వలుడు. దీర్ఘకాలంగా ప్రజాసేవకే అంకితమై నిస్వార్థంగా పనిచేసే నాయకుడు. ఆయన కెడిసిసి చైర్మన్గా పదవీ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి రైతులకు మరిన్ని సేవలను అందించాలని భవిష్యత్తులో ఆయన మరెన్నో పదవులను అధిష్టించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు.

**- కోటకొండ రాంగోపాల్ డిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ కర్నూలు**

## దళితుల ధైర్యం విష్ణన్న

దళితుల సమస్యలు ఎక్కడ ఉన్నా వారికి అండగా నిలబడి ఎదిరించే మనిషి విష్ణువర్ధన్ రెడ్డి. ఆయన కృషివల్లే నాకు రాజకీయంగా గుర్తింపు లభించింది. నాలాంటి దళితునికి నేడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా అవకాశం లభించింది. నా పయనం ఎప్పటికీ ఆయన వెంటే ఉంటుంది. నాలాంటి ఎందరో దళితులకు రాజకీయ జీవితాలను ప్రసాదించారు. ఆయన త్యాగం మరువలేనిది. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటా.

**ఎం.మద్దిలేటి, డివిఎంసి మెంబర్**



## మాట తప్పని మనిషి

ఆయన మాట ఇస్తే తప్పని మనిషి విష్ణువర్ధన్ రెడ్డి. రైతులంటే ఆయనకు ప్రాణం. రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఇట్టే ప్రత్యక్షమయ్యే మనిషి. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు కేడీసీసీ చైర్మన్గా పదవి దక్కడం చిన్నది అయిన పదవికి వన్నెతెచ్చే మనిషి. పదవి బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు



**ఈశ్వరయ్య, దేవమాడ సర్పంచి**

## పేదలకు అండ విష్ణు అన్న

పేద ప్రజలకు కార్యకర్తలకు అండదండ విష్ణువర్ధన్ రెడ్డి అన్న. ఆయన జీవితం ప్రజలకు అంకితం. యువతకు ఆయన ఆదర్శం. ఆయన రాజకీయ చతురత కుదిరిగా అనుభవం కలిగిన నేత. ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.



**గిరి మోహన్, టిడిపి యూత్ లీడర్.**

## బెట్టింగ్‌పై ఉక్కుపాదం : సిఐ శ్రీరాములు

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపుతామని 1వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ శ్రీరామ్ తెలిపారు. గతవారంలో చేపట్టిన తనిఖీల్లో ఏడుగురు సభ్యులతో కూడిన క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసి వారి నుంచి రూ.91 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి తేజ, నియోజకవర్గ నాయకులు కలిసి గురువారం సన్మానించారు. సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ... క్రికెట్ బుకీలు డబ్బు ఆశ చూపి యువతను బెట్టింగ్‌లోకి లాగుతున్నారని, రూ.లక్షలు అప్పులు చేసి బెట్టింగ్‌పై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. తీవ్ర ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని చెప్పారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గురు, నూర్, రవి, పుగ్గే విజయ్, రఘు, విజయ్, వెంకీ, వీరేష్, రాము, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ శ్రీరాములు

## 'కాంకర్ ' ఆధ్వర్యంలో మొక్కలు నాటిన అతిథులు, సిబ్బంది

**-పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరిది**
**-కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్**
**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కాంకర్ కళాశాలల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మున్నాజి ఆధ్వర్యంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రెవెన్యూ కాలనీలోని మున్సిపల్ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడానికి నడుంబిగించాలని కోరారు. పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్‌ను తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. కళాశాల సిబ్బంది , విద్యార్థులు రైల్వే ఎలక్ట్రికల్ ఎస్ ఎస్ఇ పప్పు కుమార్, సి అండ్ డబ్ల్యుఎస్ఎస్ఇ నాగరాజు, ఆర్పిఎఫ్ సిబ్బంది,హెల్త్ యూనిట్ సిబ్బంది,స్టేషన్ , కాలనీ కాంట్రాక్ట్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న సిబ్బంది

## రిడ్జ్‌లో మొక్కలు నాటిన సిఇఒ

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు నగర శివారులలోని లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు పెంపకం కార్యక్రమం గురువారం చేపట్టారు. ముందుగా పాఠశాల సిఇఒ గోపీనాథ్ , కోసిఇఒ సౌమ్య గోపీనాథ్ , పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కమల్‌లుతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పచ్చదనాన్ని పెంచాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా సామర్థ్య పెంపుదల శిక్షణ కేంద్రం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సిఇఒ

## పర్యావరణాన్ని కాపాడుదాం
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

**ప్రజాశక్తి-కర్నూలు లీగల్**

జాతీయ , రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, ఆరవ అదనపు జిల్లా జడ్జి పి. వాసు, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి , శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలను నాటారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని జిల్లా జడ్జి చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణమును కాపాడాలని కోరారు. పిల్లలకు విద్యార్థి దశలోనే పర్యావరణం పై అవగాహనా కల్పించాలని కోరారు.



మొక్కలు నాటుతున్న జడ్జి

## వైసిపికి మనుగడలేదు : టిడిపి

**ప్రజాశక్తి సి బెళగల్**

వైసిపి కుట్ర పాలనతో ప్రజలకేమి ప్రయోజనం లేదని, ఇక వైసిపి మనుగడ లేదని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం ఎన్‌టిఆర్ పార్కులో ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా నాయకులు ఈరన్న గౌడ్, చిన్న తిమ్మప్ప, మాజీ జడ్‌పిటిసి చంద్రశేఖర్, ధనుంజయ, నాగరాజు, రామకృష్ణ తదితరులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాటికి నేటికి విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని టిడిపి పాలనలో ప్రజల సంక్షేమ అభివృద్ధి తప్పక జరుగుతుందని వారు పేర్కొన్నారు. వైసిపి కుట్ర పాలనతో ప్రజలకేమి ప్రయోజనం లేదని, ఇక వైసిపి మనుగడ లేదని అన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

# కర్నూలు జిల్లా చరిత్ర - సంస్కృతి



- డాక్టర్ బడేసాహెబ్, చరిత్ర అధ్యాపకులు

**ఇహెచ్ కార్ పేర్కొన్నట్లు చరిత్ర అనగా గతానికి వర్తమానానికి మధ్యలో ఏడతెగని సంభాషణ చరిత్ర. ఎలా జీవించాలో, భవిష్యత్తులో ఎలా ఉండాలో తెలుసుకోవడమే చరిత్ర. చరిత్రను అధ్యయనం చేయడం వల్ల ప్రజల కష్టసుఖాలను, సంస్కృతిని, సాంప్రదాయాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. చరిత్రను శాస్త్రీయంగా అధ్యయనం చేయడం వల్ల ఒక వాస్తవమైన చరిత్రను నిర్మించడానికి వీలవుతుంది. చరిత్ర అంటే కల్పిత కథల పుస్తకం కాదు శ్రీశ్రీ అన్నట్లు నైలునది పరివాహక ప్రాంతంలో సామాన్యుని జీవితం వంటిది. తాజ్‌మహల్ రాళ్లు ఎత్తిన కూలీలు ఎవరు..? ప్రభువు ఎక్కిన పల్లకీని మోసిందెవరు..? లాంటి సామాజిక చరిత్రను అధ్యయనం చేయడమే చరిత్ర.**

**కర్నూలు జిల్లా చరిత్ర**

కర్నూలు ప్రాంతం భౌగోళికంగా, నీటి వనరులచే ఖనిజ ప్రాంతాల చేత సమృద్ధిగా ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని అనేకమంది రాజులు పరిపాలించడానికి పోటీపడ్డారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులు ఉండటం, అనేక నదీనదాలు ఈ ప్రాంతం నుండే కోస్తాకు వెళ్లడం మూలంగా కూడా ఈ ప్రాంతం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

వేలాది సంవత్సరాలుగా కర్నూలు జిల్లా అనేక ప్రముఖ రాజుల వంశాల వారిచే పరిపాలించబడింది. మౌర్య శాతవాహనులు, పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు, యాదవులు, కాకతీయులు, విజయనగర రాజులు, బహుమని సుల్తానులు, బీజాపూర్ సుల్తానులు, గోల్కొండ సుల్తాన్‌లు, మొగలులు, అసఫ్ జాహీల పాలనలో కర్నూలు పరిపాలించబడింది. వీరి కాలం నాటి విశేషాలను తెలుసుకోవడానికి అనేక చారిత్ర ఆధారాలు, పురావస్తు ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. స్థానిక పరిపాలకులు కదంబలు, తెలుగు చోళులు, వెలనాటి చోళులు, వెలుగోడు దొరలు, అవుకు దొరలు, కందనవోలు దొరలు, కర్నూలు, బనగానపల్లె నవాబులు, పాలెగాల ఆధిపత్యంలో కూడా కర్నూలు ఉండేది.

ప్రాచీన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నంద చక్రవర్తి పరిపాలించినట్లు శ్రీ చౌడేశ్వరి పురాణం ద్వారా తెలుస్తుంది. ఇందుకు నిదర్శనంగా నందవరం, నంద్యాల, మహానంది, నందికొట్కూరు గ్రామాలు ఉన్నట్లు తెలుస్తుంది. మౌర్యులు నంద సామ్రాజ్యాన్ని కూలదోసి మౌర్య సామ్రాజ్య స్థాపన చేశారు. దీంతో ఈ ప్రాంతం తూర్పు ఆధీనంలోకి వచ్చింది. మౌర్యుల కాలంలో జొన్నగిరి సువర్ణ గిరిగా పిలువబడి దక్షిణ ప్రాంతానికి రాజధానిగా ఉన్నట్లు తెలుస్తుంది. అశోకుడు వేయించి శాసనాలు జొన్నగిరి, మండగిరిలో ఉన్నాయి. దీని ద్వారా కర్నూలు ప్రాంతం మౌర్యుల కాలం నాటికే జన సమృద్ధి గల ప్రాంతాలుగా విలసిల్లినట్లు అర్థమవుతుంది. మౌర్యులు అనంతరం ఆంధ్రదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల కాలంలో కర్నూలు కూడా ఒక భాగంగా కలదనే చరిత్రకారుల అభిప్రాయం. నందికొట్కూరు ప్రాంతంలో ఉండే శాతనకోట శాతవాహనుల పేరు మీదుగానే వచ్చిందని పేర్కొంటున్నారు. పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు కర్నూలు ప్రాంతాన్ని పరిపాలించారు. కళ్యాణి చాళుక్యుల రెండవ జగదేక మల్ల క్రీ.శ (1136-55) శాసనాలలో కర్నూలు గురించి ప్రస్తావన ఉంది.

మధ్యయుగంలో యాదవ, కాకతీయ, కొండవీడు రెడ్లు, విజయనగర ప్రభువులు, నంద్యాల ప్రభువులు, అరవీడు ప్రభువులు తదితరులు కర్నూలును పరిపాలించారు. మొగలుల పరిపాలనకు ముందు ఈ ప్రాంతాన్ని గోల్కొండ కుతుబ్ షాహీలు, బీజాపూర్ ఆదిల్ షాహిల పరిపాలనలో కొనసాగింది.

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పరిపాలన కాలంలో ఘాజిదున్ ఖాన్ మొగలుల ప్రతినిధిగా కర్నూలు, నంద్యాల ప్రాంతాలను ఆక్రమించి వాటికి తన కుమారుడు పేరు మీదుగా కర్నూలు నగరానికి ఖామర్ ఖాన్ అని, నంద్యాల ప్రాంతానికి ఘవిపూర్ అని పేరు పెట్టాడు. రాఖా భీమ్ సింగ్‌ను కర్నూలు ప్రతినిధిగా నియమించాడు.

ఆ తర్వాత ఔరంగజేబుల పఠాన్ తెగకు చెందిన దావూద్ ఖాన్ తమ్ముడు ఇబ్రహీం ఖాన్ ఈ ప్రాంతాన్ని పరిపాలించి మతసామరస్యాన్ని పాటించినట్లు తెలుస్తుంది. అసఫ్ జాహీ స్థాపకుడు నిజాం ఉతముల్క్‌కు ఇబ్రహీం ఖాన్ సహాయపడ్డాడు. నిజాం కాలంలో కర్నూలు నవాబులు అలుఫ్‌ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు పరిపాలించారు. అసఫ్‌జాహీ వారసత్వ తగాదాల్లో తలదూర్చిన కర్నూలు నవాబులు, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను హత్య చేశారు. దీంతో నిజాం అయిన సలాబత్ సింగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబులను హతమార్చారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇద్దరు కుమారులను హైదరాబాదుకు బందీలుగా తీసుకువెళ్లాడు. కర్నూలు నవాబు పాలన కింద ఉన్న ఎర్రగుంట్ల, రంగాపురం, బేతంచెర్ల ప్రాంతాలను గద్వాల సంస్థానాధిపతికి ఇచ్చాడు. హిమ్మత్ బహదూర్ ఖాన్ తమ్ముడు మున్వర్ ఖాన్ ఆర్కాట్ నుండి వచ్చి. క్రీ.శ 1761లో కర్నూలును ఆక్రమించాడు. కర్నూలు ప్రాంతంపై మహారాష్ట్రలోని మైసూర్ సుల్తాన్‌లు తరచుగా దండెత్తి వచ్చేవారు. హైదర్ అలీ క్రీ.శ 1767లో కర్నూలును, 1768లో కడపను ఆక్రమించాడు. క్రీ.శ 1775-1776లో మరో రెండు సార్లు దండెత్తి వచ్చి కోవెలకుంట్ల, కంభం పాలెగాళ్లను బంధించి అధికారాన్ని సయ్యద్ అలీ రాజాకు అప్పగించాడు. మైసూర్ పులిగా పేరుగాంచిన టిప్పుసుల్తాన్ క్రీ.శ 1786లో ఆదోనిపై దండెత్తి వచ్చి కోటను ధ్వంసం చేశాడు. నాలుగవ మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ కంపెనీ వారి చేతిలో ఓడిపోయి చనిపోవడంతో మైసూర్‌ను కంపెనీ ఆక్రమించింది. దీంతో రాయలసీమలోని చాలా ప్రాంతాలు కంపెనీ ఆధిపత్యం కిందకు వచ్చాయి. కంపెనీ వారు ఈ ప్రాంతాన్ని బహుమానంగా హైదరాబాద్ నిజాంకు ఇచ్చారు. కానీ లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిలో చేరిన నిజాం దత్త మండలాలను అనగా కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారి ప్రాంతాలను ఆంగ్లేయులకు ఇచ్చి వేశాడు. దీంతో దత్త

1940లో కొండారెడ్డి బురుజు



మండలాలు ఆంగ్లేయుల ప్రత్యక్ష పాలన క్రిందకి వచ్చాయి. 1799 నుండి 1947 వరకు ఆంగ్లేయుల పాలనలో ఉండిపోయాయి.

## కర్నూలు నవాబులు

మొగల్ సామ్రాజ్య పరిపాలన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నవాబులు పరిపాలించారు. దావూద్ ఖాన్ అనే పఠాన్ కర్నూలుకు జాగీర్దార్‌లుగా ప్రకటించారు. అతని తర్వాత వరుసగా ఇబ్రహీం ఖాన్, అలుఫ్ ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు కర్నూల్ జాగీరును పరిపాలించారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ బీజాపూర్ సుబేదార్ హిమ్మత్ ఖాన్‌తో సంఘర్షణ పడి ఓడిపోయి నష్టపరిహారాన్ని, బకాయిలను చెల్లించాడు.

మరాఠా సైన్యం ఫతేసింగ్ ఆధ్వర్యంలో చాగలమర్రి, సిరివెళ్ల, నంద్యాలపై దాడి చేసి ఆక్రమించి దోచుకున్నారు. హిమ్మత్ బహదూర్ ఖాన్, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను చంపడంలో కీలకపాత్ర పోషించి ఇద్దరు నిజాంల మరణానికి కారణమయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం అయిన సలబత్ జంగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబు హిమ్మత్ బహదూర్ ఖాన్‌ను ఓడించి చంపాడు. ఆ తర్వాత తమ్ముడు హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇంగ్లీష్ వారికి లక్ష రూపాయలు పేష్కషర్షగా చెల్లించడానికి ఒప్పుకున్నాడు. కర్నూలు నవాబు వరుసగా అలుఫ్ ఖాన్, ముజఫర్ ఖాన్‌లు పరిపాలించారు.

ముజఫర్ ఖాన్‌ను కుట్రదారునిగా భావించి చెరసాలలో పెట్టారు. 8 సంవత్సరాల తర్వాత గులాం రసూల్ ఖాన్ క్రీ.శం 1823లో కర్నూలు నవాబ్‌గా వచ్చాడు. పన్నులను అధిక మొత్తంలో వసూలు చేసి సైనిక వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రయత్నించాడు. ఈ చర్యలను గమనించి ఆంగ్లేయుల ప్రభుత్వం గులాం రసూల్ ఖాన్‌పై దండెత్తి వచ్చారు. ఆంగ్లేయుల అధికారి బ్లెయిన్, కల్నల్ స్టీల్ మిలిటరీ సెక్రటరీ సైన్యాన్ని తీసుకొని కర్నూలు నవాబు గులాంపై దాడి చేశారు. గులాం రసూల్ ఖాన్ వీరోచిత పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. ఓడిపోయి తిరుచునాపల్లి జైలులో ఉన్నాడు. అక్కడ అతనిని కుట్ర చేసి చంపించారు. కర్నూలు జాగీరును ఆక్రమించి ఆంగ్ల కమిషనర్ ఆధ్వర్యంలో ఉంచారు. కమిషనర్ కర్నూలు జాగీరును క్రీ.శ 1839-1858 వరకు పరిపాలన చేశారు. క్రీ.శ 1858 నుండి కర్నూలు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు.

## భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా వాసులు

1. అక్బర్ అలీ (టైలర్) - నేమకల్ గ్రామం. ఆలూరు తాలూకా.
2. అమరావతమ్మ, కర్నూలు సర్దార్ నాగప్ప గారి భార్య.
- నెల్లూరు జైలులో కఠిన కారాగారా శిక్ష అనుభవించారు
3. అంకిరెడ్డి - కోవెలకుంట్ల ( స్వాతంత్ర్యం తర్వాత జనతా పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు.)
4. ఎస్ఎంకె బియబాని - కర్నూల్ వాసి. ( జెండా సత్యాగ్రహంలో పాల్గొన్నారు.)
5. జంగం చిన్న తిప్పయ్య - చెరుకుచర్ల గ్రామం. నందికొట్కూరు తాలూకా. (రైతులు భూమిశిస్తూ చెల్లించరాదని ఉద్యమం నడిపారు)
6. ఎలుకూరు ఎల్లయ్య - నంద్యాల వాసి
7. గోవింద శెట్టి - ఆదోని
8. గద్దెల ఉబ్బోజి రావు (టైలర్) - కర్నూలు వాసి
9. కేశవరెడ్డి - ఆదోని వాసి
10. అవధం నరసింహ శాస్త్రి - అవుకు
11. లక్ష్మీ దేవమ్మ - నంద్యాల
12. పాలకుర్తి లక్ష్మిరెడ్డి - ఉల్చాల
13. సర్దార్ నాగప్ప - కర్నూల్ వాసి
- 1942-1950 మధ్య రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పని చేశారు
14. జి.రామలింగారెడ్డి - నందికొట్కూరు వాసి
15.హాల్వి సత్యనారాయణ - కౌతాళం
16. శేషాచార్యులు - కర్నూలు
17. షంషీర్ బేగ్- కర్నూల్ (1966-1972 మధ్య ఎంఎల్‌సిగా చేశారు)
18. సుబ్బారత్నమ్మ - నంద్యాల వాసి
19. సుల్తాన్ మొహిద్దిన్ - పాండవగల్లు, ఆదోని వాసి.
20. యాలూరు స్వామి రెడ్డి - బీరవోలు గ్రామ వాసి.
21. తవురానాథ్ - కర్నూల్ వాసి
22. టిజిఎల్ తిమ్మయ్య - తుంబలం ఆదోనివాసి
- 1955లో కోస్గిలో ఎమ్మెల్యే
23. దోర్నాల వెంకట రత్నయ్య - పత్తికొండ వాసి
24. గుర్రం వెంకటరెడ్డి - వెలుగోడు వాసి
- రాయలసీమ భవితం గ్రంథకర్త, కర్నూలు జిల్లా స్వాతంత్ర్య వీరుల అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు
25. బివి సుబ్బారెడ్డి - కోవెలకుంట్ల
- సోవియట్ రష్యాను సందర్శించారు. పివి నరసింహారావు మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు.
26. వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గా.మా.గో - భీమునిపాడు కోవెలకుంట్ల వాసి.
- కుల నిర్మూలన కొరకు పోరాటం చేశారు
27. నివర్తి వెంకటసుబ్బయ్య - పత్తికొండ వాసి
28. నేరెళ్ల యదార్థుడు - చిట్యాల చెరువు, ఆళ్లగడ్డ.
- ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి అరెస్ట్ అయ్యి 08-03-1946 వరకు జైలులో గడిపాడు

పై వారే కాక వందలాదిమంది స్వాతంత్ర్య సమర వీరులు తమ ధన ప్రాణాలను లెక్క చేయక సమరోత్సవాల్లో స్వాతంత్ర సముపార్జన కోసం కృషి చేశారు.

కర్నూలు ఓల్డ్ సిటీలోని గోల్ గుమ్మజ్



# కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు

**- ఆదర్శ గ్రామ సర్పంచిగా జయన్నకు ప్రత్యేక గుర్తింపు**

**- ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలో అవార్డు ప్రదానం**

**ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్**

కర్నూలు మండలంలోని బి.తాండ్రపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ జయన్నకు ఉత్తమ సర్పంచిగా గుర్తింపునిస్తూ ఈ ఏడాది జనవరి 26వ తేదీన ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచి జయన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పంచాయతీరాజ్ కేంద్ర మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్ చేతుల మీదుగా ఆయనకు అవార్డును ప్రదానం చేశారు.

**ఉత్తమ సర్పంచుగా గుర్తింపు**

బి తాండ్రపాడు గ్రామ సర్పంచి, కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుపోగు జయన్న టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ అభివృద్ధి చేశారు. వీటికి తోడు తాగునీటి కోసం ఇంటింటికి కుళాయి నిర్మించేందుకు తగిన కృషిని చేశారు. జయన్న కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ఆయన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది 26న ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన స్వయంగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

**విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో గ్రామాభివృద్ధికి కృషి**



గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నా. కేవలం ఏడాది కాలంలోనే సుమారు కోటి రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపుకు నడిపించాలన్నదే నా ఆకాంక్ష. అవార్డు అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా ఈ విజయానికి సహకరించిన నాయకులకు, అధికారులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

**- ఏ.జయన్న, సర్పంచి, బి.తాండ్రపాడు**


# ఎంపీ, ఎమ్మెల్యే గెలుపులో విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర

## - కోడుమూరులో ఎగిరిన టిడిపి జెండా - తొలి సారి ఎమ్మెల్యేగా బొగ్గుల దస్తగిరి

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

**కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గెలుపులో కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. కోడుమూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేశారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ సతీష్‌పై టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,583 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.**


కర్నూలు జిల్లాలో కోడుమూరు ఎస్‌సి రిజర్వుడ్ నియోజకవర్గంగా ఉంది. ఈ నియోజకవర్గంలో 2,46,632 మంది ఓటర్లు ఉండగా ఇందులో1,23,468 పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు1,23,148 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో కోడుమూరు, గూడూరు, సి. బెలగల్ కర్నూలు రూరల్ మండలాలు, కర్నూలు కార్పొరేషన్‌లో కొంత భాగం ఉన్నాయి. కోడుమూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఏడుసార్లు గెలిపించారు. టిడిపి, వైసిపి రెండుసార్లు, స్వతంత్రులు రెండు పర్యాయాలు గెలుపొందారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రామాంజనేయులుపై వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ జె.సుధాకర్ గెలుపొందారు. 2024 ఎన్నికల్లో వైసిపి అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్ స్థానంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సోదరుడు డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను పోటీకి దింపింది. టిడిపి, జనసేన, బిజెపి, కూటమి అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి బరిలో నిలిచారు. ఇండియా వేదిక పార్టీలైన కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, బలపరిచిన అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మురళీ కృష్ణ పోటీలో నిలిచారు. టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొగ్గుల దస్తగిరికి టిడిపి సీనియర్ నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి మద్దతుతో బరిలో నిలిచారు. ఇక్కడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న ఆగిపోగు ప్రభాకర్‌కు అధిష్టానం టికెట్ నిరాకరించడంతో విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరుడైన బొగ్గుల దస్తగిరికి టికెట్ కేటాయించింది. ఆ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి డాక్టర్ సతీష్‌పై టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,583 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.




కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గెలుపులో కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు.

| సంవత్సరం | గెలుపొందిన అభ్యర్థి | పార్టీ |
|---|---|---|
| 2024 | బొగ్గుల దస్తగిరి | టిడిపి |
| 2019 | డాక్టర్ జె సుధాకర్ | వైసిపి |
| 2014 | ఎం మణి గాంధీ | వైసిపి |
| 2009 | పి మురళీకష్ణ | కాంగ్రెస్ |
| 2004 | ఎం శికామణి | కాంగ్రెస్ |
| 1999 | ఎం శికామణి | కాంగ్రెస్ |
| 1994 | ఎం శికామణి | కాంగ్రెస్ |
| 1989 | ఎం మదన గోపాల్ | స్వతంత్ర |
| 1985 | ఎం శికామణి | టిడిపి |
| 1983 | డి మునిస్వామి | కాంగ్రెస్ |
| 1978 | డి మునిస్వామి | కాంగ్రెస్ |
| 1972 | డి మునిస్వామి | కాంగ్రెస్ |
| 1967 | పి రాజరత్నరావు | స్వతంత్ర |
| 1962 | దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ | |

# విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమాల దృశ్య మాలిక




రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శాలువాతో సన్మానిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి





మహానాడులో సిఎం చంద్రబాబు నాయుడుతో...

మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి



# రాజకీయ రారాజు విష్ణువర్ధన్ రెడ్డి



రాజకీ య రంగంలో జిల్లాలోనే రారాజుగా విష్ణువర్ధన్ రెడ్డి నిలిచారు. ఆయన ప్రజా శ్రేయసే పరమావధిగా పనిచేస్తూ ప్రజల బాగోగుల కోసం నిత్యం తపన పడే మనిషి. ప్రజలంటే ఆయనకు ప్రాణం, కార్యకర్తలు అంటే మహా ప్రాణం. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నిలబడి కలబడే మనిషి. అలాంటి నాయకుడు ప్రజలకు ఎంతో అవసరం. ఆయనకు పదవి స్వీకారం మహోత్సవ శుభాకాంక్షలు.

**- అల్లిపీర, టిడిపి కర్నూలు మండల సీనియర్ నాయకులు**

# పేదల పాలిటి పెన్నిధి



**ఆర్.ప్రసాద్, సుంకేసులో మాజీ సర్పంచ్ సుంకేసుల.**

నిత్యం పేదలకు అండగా నిలిచే పేదలపాలిటీ పెన్నిధి విష్ణువర్ధన్ రెడ్డి అన్న. రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఇట్టే వాలిపోయి సమస్యను పరిష్కారమయ్యే దాకా పట్టు వదలకుండా సాధించే మనస్తత్వం ఆయనది. మనిషి కఠినంగా ఉన్న విశాల హృదయం ఆయనది. సేవా తత్పరత కలిగిన మహా నాయకుడు. ఏది ఆశించకుండా పదవి ఉన్నా లేకున్నా పని చేసే వ్యక్తిత్వం. సొంత ఖర్చులతో సేవ చేసేవ్యక్తి. మండలంలో సాగునీటి సమస్యను తీర్చిన ఏకైక వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డిఅన్న. కెడిసిసిబి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు.







# ప్రజాసేవలో 40 ఏళ్లు

## - సర్పంచి కృష్ణ యాదవ్

కర్నూలు మండలంలో బలమైన టిడిపి నాయకుడిగా ప్రజల మనిషిగా పెద్దాయన విష్ణువర్ధన్ రెడ్డి ప్రథమ అనుచరుడిగా అందరికీ తెలుసు. ప్రజాసేవలో వచ్చే ఆనందం ఏ ఇతర పనుల్లోనూ లేదంటారాయన. దాదాపుగా 40 ఏళ్లు ప్రజాసేవలో ఉన్న ఆయన సమాజంలో ఉన్న అన్యాయాలపై అసమాన తలపై వివక్షతలపై 18 ఏళ్ల వయసులో ప్రజల తరపున పోరాటాలు చేసి అభ్యుదయ బాట పట్టాడు. చురుకుగా ఉండడం ప్రజలతో కలుపు గోలుతనం ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా నిలబడటం వంటి అంశాలు ఆయనను ప్రతిష్టను ప్రజల్లో మరింత పెంపొందించేలా చేశాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఆదరించారు. తొలుత వామపచ్చ ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి కార్మికుల తరపున అనేక పోరాటా ల్లో భాగస్వాములు అయ్యారు. అగ్రకుల ఆధిపత్యంతో అణచబడిన జనాల తరపున పోరాటాలు ప్రారంభించాడు. అనంతరం టిడిపిలో చేరి అభిరామంగా పార్టీ కోసం కషి చేస్తూ కర్నూలు మండలంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును పార్టీలో సంపాదించుకు న్నారు. తాను నివాసం ఉన్న పంచలింగాల గ్రామంలో నిత్యం ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలను చూరగొన్నారు. గ్రామంలో అప్పట్లో ఏ విధమైన అనారోగ్య సమస్య ప్రజలకు అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే సహాయం అందించడానికి ప్రత్యేక అంబులెన్స్‌ను ఉచితంగా ఏర్పాటు చేసి సేవలందించారు. అంతేకాకుండా గ్రామంలోని 300 మందికి పైబడి విహారయాత్రలో ఉచితంగా బస్సులు సొంత డబ్బుతో నడిపి గ్రామ ప్రజల వినోద యాత్రల సరదాలను, ఆనందాలకు బాటలు వేశారు. ఆయన సేవల ను గుర్తించిన గ్రామ ప్రజలు మా ఆయనకు రాజకీయ అంధలాన్ని ఎక్కించి రుణం తీర్చుకున్నారు. ఆయన తొలుత ఎంపీటీసీగా ఆ తర్వాత తన కుటుంబం నుంచి తన భార్య మాధవి లతను గ్రామ సర్పంచ్‌గా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. మండలంలో అత్యధిక మెజారిటీని సాధించారు. కోడుమూరు నియోజకవర్గ మాజీ ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డికి అత్యంత ఆత్మీయ సాన్నిహిత్యం కలిగిన వ్యక్తిగా స్థానం సంపాదించుకున్నారు. గ్రామంలో ఎవరు ఏ సమస్య దృష్టికి తెచ్చిన వెంటనే దాని పరిష్కారం చేసేందుకు కషి చేస్తున్నారు. ముఖ్యంగా ఎంపీ భక్తిపాటి నాగరాజు తన గ్రామవాసి కావడంతో ఎంపీ సహాయ సహకారాలను అందిపుచ్చుకొని గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నారు. రాజా వర్ధన్ రెడ్డి ఆశయాలతో ప్రజాసేవలో మరింత పునరంకితమై ముందు సాగుతానని చెబుతున్నారు.

**రాజావర్ధన్ రెడ్డితో సాన్నిహిత్యం**

ఫ్యాషన్ అనేది అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని అదే మన సమాజానికి మంచిది కాదు మనుషులంతా సమానం ప్రస్తుతం అందరి అభిప్రాయాలు కనుగుణంగా నడవడం అందరూ చదువుకునేలా చేయడం మంచిదని నాకు చెప్పాడు. అప్పటినుంచి అతనిని మరింత అభిమానించాను. ఎప్పుడు ఫోన్ చేసినా స్పందించేవారు గ్రామంలో తాగునీటి సమస్య వచ్చినా కరెంటు సమస్య వచ్చిన తక్షణమే స్పందించి పరిష్కారానికి సహాయం పడేవాడు. రాజకీయాలలో సుందరయ్య లాగా ఉండాలని అలాంటి వారే తనకు స్ఫూర్తి అని ఎన్నోసార్లు చెప్పాడు. ఆయన లేని లోటు అత్యంత బాధాకరంగా ఉంది. ఆయన తండ్రి విష్ణువర్ధన్ రెడ్డి పేదలు దళితులు బీసీలు మైనారిటీలు తరపున అండగా ఉంటూ వస్తున్నారు. రాజవర్ధన్ రెడ్డి లేని లోటు కేవలం ఆయన తండ్రిగారికే కాకుండా పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటు. ఆయనను ఎమ్మెల్యేగా చూడాలని ఎన్నో కలలుగన్నారు. కార్యకర్తలు తన కన్న కొడుకులుగా భావించి విష్ణువర్ధన్ రెడ్డి సేవలందిస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి జెండాను రెపరెపలాడించారు. టిడిపి చరిత్రలో ఇది ఓ మైలురాయి. రాజా వర్ధన్ రెడ్డి ఆశయాలతో టిడిపి అభివృద్ధికి కృషి చేస్తాం.



# మాట తప్పని మహా నాయకుడు



ఇచ్చిన మాట ఏ మాత్రం తప్పని మహా నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి. నిత్యం స్వార్ధరహితంగా ప్రజల సేవే పరమావధిగా పనిచేసే మనిషి. అందుకే ఆయన ప్రజా నాయకుడుగా ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారు. కులమత బేధాలు లేకుండా అందరిని సమానంగా చూసే సమతా మూర్తి. కార్యకర్తలకు కొండంత అండ విష్ణువర్ధన్ రెడ్డి. ఆయనకు శుభాకాంక్షలు.

**– బుర్ర వెంకటేష్, టిడిపి కర్నూలు మండల అధ్యక్షులు**



# విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమాల దృశ్య మాలిక



సిఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలుకుతున్న విష్ణువర్ధన్ రెడ్డి





కెఇ శ్యాంబాబు, తిక్కారెడ్డిలతో విష్ణు వర్ధన్ రెడ్డి మాటామంతి...



స్వాగతం పలుకుతున్న మహిళలు

కర్నూలు జిల్లా మహానాడులో...















రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శాలువాతో సన్మానిస్తూ...







రాయలసీమ విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటుతున్న ఎన్‌టికె.నాయక్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది

# ఆర్‌యులో వనం మనం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

రాయలసీమ విశ్వవిద్యాలయంలో గురువారం వనంమనం కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ నూతన లైబ్రరీ భవనంవద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో రెక్టర్ ఎన్‌టికె నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్ సివి.కృష్ణారెడ్డి, సిడిసి. డీన్ పివి. సుందరానంద్, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆర్.భారత్‌కుమార్ లు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి- సి బెళగల్** : పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్నీ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటించినామని ఎపిఒ రామన్న పేర్కొన్నారు. గురువారం అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా ఎంపిటిసిలు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 4500 మొక్కలను నాటామని అన్నారు. ఈ మొక్కలను సంరక్షించుకోవాలని , ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలని సూచించారు.

# పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు

**-ప్రతి షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరి-నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**

**ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి బురుచు సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర్ణం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేస్తామన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలక సంస్థకు సమకూరుస్తామన్నారు. ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# 11న వైఎస్ షర్మిల పర్యటన

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ఈనెల 11న పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లా పర్యటనకు రమ్మన్నారని కర్నూలు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జిలాని బాషా పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో జిలాని బాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిల పర్యటనలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఈనెల 11న సాయంత్రం మూడు గంటలకు వైఎస్.షర్మిల డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. వైఎస్. షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకే వైసిపి అసత్య ఆరోపణలు

**ప్రజాశక్తి- వెల్దుర్తి**

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వెన్నుపోటు దినం అని వైసిపి ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తుందని టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు అన్నారు. వెల్దుర్తిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి దూరమైందని, కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళు_న్నామన్నారు. వెన్నుపోటులు గొడ్డలి పోటులు పొడిచేది ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బలరాంగౌడ్, రమాకాంతరెడ్డి ,సుధాకర్ గౌడ్, రామళ్లకోట ఆచారి, అమర్నాథ్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్యయనంతో అభివృద్ధిలోకి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**



మాట్లాడుతున్న సెట్కూరు సిఇఒ వేణుగోపాల్ , వేదికపై అధికారులు

గ్రంథాలయాలకు వచ్చేవారు అధ్యయనంతో విద్యావంతులై అభివృద్ధిలోకి వస్తారని సెట్కూరు సిఇఒ కె.వేణుగోపాల్ అన్నారు. కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏప్రెల్ 28 నుండి ఈనెల 6 వరకు విద్యార్థులకు వేసవి ఓరియంటేషన్ పోగ్రామ్స్ చేపట్టారు. గురువారం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సెట్కూరు సిఇఒ వేణుగోపాల్, జిల్లా ఉపాధి కల్పణాధికారి పి. సోమ శివారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ మాట్లాడారు. వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రతి చదువరి గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవడానికి ఈ వేసవి ఓరియంటే షన్ పోగ్రామ్స్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, విద్యార్థులందరూ సెల్ఫోన్‌లను తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తితో ఉండాలని తద్వారా మంచి చదువడం, రాయడం సులభంగా అర్థం చేసుకొంటూ విజయాలు సాధించవచ్చని అన్నారు. ఉన్నత విద్యావంతులు అవుతూ అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. పర్యావరణ దినోత్షవం సందర్బంగా మన మందరం మొక్కలు పెంచుతూ మంచి వాతావరణాన్ని సృష్టించుకొని మంచి ఆరోగ్యకరమైన సమాజం కోసం పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధి కల్పనా ధికారి పసుపులసోమ శివారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయం లాంటిదని అటువంటి దేవాలయంనకు ప్రతిఒక్కరు వచ్చి అక్కడి పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని పొందాలన్నారు. రిసోర్స్ పర్షన్స్‌లతో ఇంగ్లీషు, తెలుగు, హిందీ నేర్పుతూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నందుకు సంస్థ కార్యదర్షిని వారి, సిబ్బందిని అభినందించారు. కార్యదర్షి కె.ప్రకాష్ మా ట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో రాష్ట్రం లోని అన్ని గ్రంధా లయాలలో ప్రభుత్వ ఉత్తర్వు లమేరకు వేసవి ఓరియంటేషన్ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆశక్తి గల విద్యావంతులైనవారిచే విద్యార్థులకు మంచి కథలు చెప్పించడం, వారికి ప్రతి రంగంలో రానించేలా ఉపమానంలతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. రిసోర్స్ పర్షన్స్ లను సన్మానించారు. నెలరోజుల కార్యక్రమాలు, విద్యా పోటీల్లో విజయం సాధించిన సమర్థులైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేసారు. పుర ప్రముఖులు రామమోహన్ ,విష్ణువర్ధన్ ,గోపాలకష్ణ, భాగ్యమ్మ మద్దులేటి తదితర ధాతల సౌజన్యంతో విద్యార్థులకు దాదాపుగా 100మంది పేద విద్యార్థులకు గ్రంథాలయంలో సభ్యులుగా చేర్పించారని వారికి సభ్యత్వాల టోకెన్లు , 40 రోజులు శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు గిఫ్టులను అందజేసారు. ప్రపంచ పర్యావరణ దినోత్షవం సందర్బంగా సెట్కూర్ సిఇఓ కె.వేణు గోపాల్, ఉపాధి కల్పనాధికారి పి. సోమ శివారెడ్డి, సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ గ్రందాలయసంస్థ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్షన్ పాఠకులు, విద్యార్థులకు, పాఠకులకు, అతిథులకు భోజనం ఏర్పాటు చేశారు.



సమ్మర్ క్యాంపులో పాఠాలు చెప్పిన రిసోర్స్ పర్సన్స్

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

పచ్చదనంతో పర్యావరణ సమతుల్యత కాపాడటం కోసం పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అందుకు విరివిరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది థీమ్ ప్లాస్టిక్ ద్వారా ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రతి విద్యార్థి విద్యతోపాటు తన వంతు బాధ్యతగా మొక్కలను పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సింధియా శుభప్రద, అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ మాధవిలత డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ అరుణ, డాక్టర్ రేణుక , అసిస్టెంట్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అపర్ణ, డాక్టర్ ప్రసన్న రాణి, పిజి, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

**జి జి హెచ్ లో :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో గైనిక్ విభాగం వన్ స్టాప్ సెంటర్ దగ్గర ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుటలో వైద్యులు వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఆసుపత్రి సిబ్బంది నర్సింగ్ విద్యార్థి దశలోనే పర్యావరణము పై అవగాహనా కల్పించాలని కోరారు. ఆసుపత్రి ఆవరణను ప్రతిరోజు పరిశు భ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సీ.యస్.ఆర్.యం.ఓ, డా వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, పట్టణ పౌర సంక్షేమ రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, రిటైర్డ్ డి.ఎస్.పి పాపారావు, డిజైనింగ్ ఆర్కిటెక్ రఘునాథ రెడ్డి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, జె చంద్రారెడ్డి, నర్సింగ్ సూపరిండెండెంట్ గ్రేడ్ 2 విమలమ్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ



మొక్కలు నాటుతున్న డిప్యూటి సూపరిన్‌టెన్‌డెంట్ శ్రీరాములు, తదితరులు

# అభివృద్ధికోసం పాటుపడే వ్యక్తి

**జె రామోజీరావు, టిడిపి మండల సీనియర్ నాయకులు**




ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేసే వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డి అన్న.... అన్న అంటే నాకు ప్రాణం. పేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండే కొండంత ధైర్యం. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నేనున్నానంటూ హక్కున చేర్చుకుని ఆదరించే మనసున్న మనిషి. అలాంటి వ్యక్తికి కెడిసిసిబి ఛైర్మన్ అవకాశం రావడం అభినందనీయం.










# పట్టువదలని విక్రమార్కుడు విష్ణు అన్న

**ఆకే పోగు జయన్న, కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు**



**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

ఏదైనా పట్టుపడితే సాధించి తీరేవరకు పట్టు వదలని విక్రమార్కుడు విష్ణువర్ధన్ రెడ్డి. అవసరమని వచ్చిన వారికి సాయం చేసే మనస్తత్వం, ఆయనది. ఒకసారి ఎవరినైనా నమ్మితే వారికోసం చివరిదాకా నిలబడే నికార్సైన మనిషి. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అభయమిచ్చే వ్యక్తిత్వం. రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా తన కంటిలో నలుసుబడినట్లు బాధపడే వ్యక్తి. నాయకుడిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా తన జీవితాన్ని త్యాగం చేసి ఎందరికో రాజకీయ జీవితాలను ప్రసాదించిన వ్యక్తి. అత్యంత వెనుకబాటుకు గురైన కోడుమూరు నియోజకవర్గంలో సుదీర్ఘ సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి. 2024 ఎన్నికల్లో 40 ఏళ్ల చరిత్రను తిరగరాస్తూ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను గెలిపించారు. టిడిపి జెండాను రెపరెపలాడించారు. ఆయన కృషికి మెచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు కర్నూలు డిసిసిబి ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. నేడు ఆయన ప్రమాణ స్వీకారం చేస్తుండడం నాకెంతో గర్వకారణంగా, సంతోషంగా ఉంది. ఆయన భవిష్యత్తులో మరెన్నో అత్యుత్తమ పదవులను పొందాలని ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

